క్లుప్తంగా

ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

నడిగూడెం : ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని ఎంపీడీఓ హరిసింగ్ సూచించారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కాగితరామచంద్రాపురంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈఈ లావణ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, తదితరులున్నారు.

చెరువు కట్ట నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది

చిలుకూరు : మండలంలోని నారాయణపురం చెరువు కట్ట నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చిందని, ఇప్పటికే చెరువులో నీటిని నిల్వ చేస్తున్నామని ఇరిగేషన్ డీఈ స్వప్న, ఏఈ మానస తెలిపారు. మంగళవారం కట్ట నిర్మాణ పనులను వారు పరిశీలించి మాట్లాడారు. రెండు రోజుల్లో చెరువు కట్టకు పూర్తి స్థాయిలో మట్టి తోలకం పూర్తవుతుందని, కొద్దిరోజుల్లోనే చెరువు అలుగు మరమ్మతు పనులు పూర్తవుతాయని వారు తెలిపారు.

సీపీఎంలో చేరిక



పార్టీ కండువా కప్పి సీపీఎంలోకి ఆహ్వానిస్తున్న మల్లు నాగార్జునరెడ్డి

మోతె : మండలంలోని విభళాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగయ్యగూడెంలో మంగళవారం సీపీఎం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు సీపీఎంలో చేరాయి. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, మల్లయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

చిలుకూరు : మండల కేంద్రంలో సంగం పాల డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల కేంద్రం నిర్వాహకులు పాందూరి రమేష్, పాల డెయిరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికా సంరక్షణ పథకానికి నిధులు కేటాయించాలి

మునగాల : బాలికా సంరక్షణ పథకానికి నిధులు కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మిర్యాల మంగయ్య గౌడ్ కోరారు. 2005వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం కొత్త బాలికా సంరక్షణ పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం ద్వారా ఒక బాలిక ఉన్న కుటుంబానికి రూ.లక్ష, ఇద్దరు బాలికలు ఉన్న కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున 20 ఏళ్లు నిండిన తర్వాత పూర్తి మొత్తం లభించేలా బాండ్లు ఇచ్చారని సదరు బాండ్లు పొందిన ఆడ పిల్లలకు 18 ఏళ్లు నిండడంతో ఆ కుటుంబాలు ఐసీడీఎస్ కార్యాలయాల్లో సంప్రదించగా నిధులు లేవని సమాధానం ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మంగయ్య గౌడ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ పంపినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం రుణమాఫీ హామీ నిలబెట్టుకోవాలి

గరిడేపల్లి : ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం, సోమయ్య, శ్రీనివాస్, మండవ సైదులు, సుందరి వీరరాఘవయ్య, సారెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

హుజూర్‌నగర్ : కార్మికుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొనేందుకు హుజూర్‌నగర్ నుంచి వెళ్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో నాయకులు నిరసన తెలిపి మాట్లాడారు. అరెస్టయిన వారిలో ఏఐటీయూసీ నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్ ముడుసు పాపారావు, జక్కుల రమణ ఉన్నారు.

శ్రీనునాయక్‌కు నివాళి

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సపావట్ శ్రీనునాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి, గ్రామానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ అన్నారు. మంగళవారం శ్రీనునాయక్ మృతదేహంపై ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, నవీన్ నాయక్, తులసీరామ్‌నాయక్, దుర్గయ్యగౌడ్, వెంకన్న, బాబునాయక్ తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా డబుల్ రోడ్డు పనులు

- అమరవరం– అలింగాపురం రోడ్డు నిర్మాణానికి రూ.7.5 కోట్లు మంజూరు
- కొనసాగుతున్న కల్వర్టులు, రహదారి విస్తరణ పనులు



చెన్నాయిపాలెం వద్ద జరుగుతున్న కల్వర్టు, రోడ్డు వెడల్పు పనులు

మఠంపల్లి : మండలంలోని అమరవరం నుంచి పాలకీడు మండలం అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కల్వర్టుల నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. అమరవరం నుంచి భీల్యానాయక్‌తండా, దుబ్బతండా, నిమ్మతండా, బాదవత్‌తండా, వరదాపురం, చెన్నాయిపాలెం, కిందితండా మీదుగా పాలకీడు మండలం అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సుమారు రూ.7.5 కోట్లు మంజూరు చేయించారు. దీంతో సుమారు 11.6 కిలో మీటర్లు 3.75 మీటర్ల వెడల్పు గల ఈ సింగిల్ రోడ్డును 7 మీటర్ల వెడల్పుతో డబుల్ రోడ్డుగా నిర్మించనున్నారు. అదేవిధంగా గ్రామాల పరిధిలో సీసీ రోడ్డును, రోడ్డు పొడవునా సుమారు 11 కల్వర్టులను నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే హుజూర్‌నగర్, మఠంపల్లి, పాలకీడు మండలాల నుంచి జాన్‌పహాడ్ మీదుగా దామరచర్ల వద్ద అద్దంకి –నార్కట్‌పల్లి హైవేకు వాహనాలు చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. డబుల్ రోడ్డు నిర్మిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రయాణం సౌకర్యవంతం కానుంది



అమరవరం నుంచి చెన్నాయిపాలెం మీదుగా అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే అద్దంకి – నార్కట్‌పల్లి హైవేను చేరుకునేందుకు ప్రయాణం సౌకర్యవంత కానుంది. హుజూర్‌నగర్‌కు అరగంటలోనే చేరుకునే అవకాశం కలుగుతుంది.

– ఈశ్వర్‌నాయక్, చెన్నాయిపాలెం

ఇబ్బందులు తొలగనున్నాయి



అమరవరం నుంచి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. భారీ వర్షాలు కురవకముందే కల్వర్టుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి. రోడ్డు పూర్తయ్యాక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.

– సతీష్‌నాయక్, కిందితండా

కల్వర్టులు, రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయి

అమరవరం – అలింగాపురం రోడ్డుపై 11 చోట్ల కల్వర్టులు నిర్మిస్తున్నాం. ఇంకా ఎక్కడైన కల్వర్టులు అవసరమని రైతులు కోరితే నిర్మిస్తాం. ప్రస్తుతం రోడ్డు వెడల్పు పనులతో పాటు, కల్వర్టుల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. కొద్ది నెలల్లో డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా చూస్తాం.

– కిరణ్‌కుమార్ ఏఈఈ ఆర్‌అండ్‌బీ, మఠంపల్లి

‘మైహోం’ సహకారం అభినందనీయం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మేళ్లచెరువు : మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా చెక్కు అందజేస్తున్న పరిశ్రమ జీఎం రామ్మోహన్‌రావు



మఠంపల్లి గ్రామపెద్దలకు చెక్కు అందజేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి : మఠంపల్లి మండల కేంద్రంతో పాటు చౌటపల్లి గ్రామ అభివృద్ధికి స్థానిక మైహోం సిమెంట్ పరిశ్రమ రూ.32.20 లక్షల సహకారం అందించడం అభినందనీయమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మైహోం సిమెంట్స్ పరిశ్రమ అధికారులు.. మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామ పెద్దలకు చెక్కులు అందజేశారు. మఠంపల్లి అభివృద్ధికి రూ.10 లక్షలు, శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.6 లక్షలు, చౌటపల్లి గ్రామాభివృద్ధికి రూ.10 లక్షలు, రామాలయానికి రూ.5లక్షలు, విద్యా వలంటీర్లకు రూ.1.20 లక్షల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, గ్రామ పెద్దలు సింగారపు సైదులు, కిషోర్‌రెడ్డి, రామిరెడ్డి, చిన్నపురెడ్డి,పరిశ్రమ ప్రతినిధి రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని వేపలమాధవరం, వెంకట్రామాపురం గ్రామాల అభివృద్ధికి మైహోం సిమెంట్ పరిశ్రమ పరిశ్రమ సీఎస్‌ఆర్ ఫండ్ నుంచి సహకారం అందించింది. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా పరిశ్రమ అధికారులు వేపలమాధవరం గ్రామానికి రూ. 10 లక్షలు, వెంకట్రామాపురంలో ఆర్‌ఓ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.7 లక్షల చెక్కులను ఆయా గ్రామాల కార్యదర్శులు, నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు రామ్మోహన్‌రావు, కార్యదర్శులు గుర్వారెడ్డి, పవన్‌కుమార్, నాయకులు బాలరాజు, మోహన్‌రెడ్డి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన



హుజూర్‌నగర్ : తడి, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్



నేరేడుచర్ల : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

హుజూర్‌నగర్ : తడి, పొడి చెత్తపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వంద రోజుల పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీలోని 14వ వార్డులో తడి, పొడి చెత్త వేరు చేయూ విధానం, హోమ్ కంపోస్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్, ఆర్పీలు, స్థానిక నాయకుడు యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నేరేడుచర్ల : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. వార్డుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



కోదాడరూరల్ : నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న ఏపూరి రాజు

మునగాల : జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ కోరారు. మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెం హరిజన కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, నాయకులు నెమ్మాది రామారావు, వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, చిర్రా నరేష్, మొలుగూరి నాగరాజు, మొలుగూరి ప్రదీప్, నెమ్మాది వెంకటేశ్వర్లు, పోకల భిక్షం, నందిగామ బ్రహ్మం, మొలుగూరి శ్రీకాంత్, మిట్టగణుపుల మధు, మొలుగూరి విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కమిటీల నియామకం

కోదాడరూరల్ : జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించుకుందామని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని దోరకుంటలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ నూతన కమిటీలను నియమించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ములుగూరి మహేష్, ప్రధాన కార్యదర్శిగా చెన్నూరి సతీష్, ఉపాధ్యక్షులుగా నారకట్ల క్రాంతి, గద్దల నరేందర్ కార్యదర్శిగా మందలు సురేష్, ప్రచార కార్యదర్శిగా ఒగ్గు శోభన్‌బాబును, ఎంఎస్పీ అధ్యక్షుడిగా చెన్నూరి వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా నారకట్ల పందు, ఎంఎంఎస్ అధ్యక్షురాలిగా మేరమ్మ, ఉపాధ్యక్షులిగా రాధ, ఎంఎస్ఎఫ్ అధ్యక్షులుగా పార్లు, ఉపాధ్యక్షుడిగా చరణ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అంజయ్య, ఏసోబు, చిన్న వెంకట్రావ్, పెద్ద వెంకట్రావ్, శ్రీను తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం



చిలుకూరులో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీడీఓ, సీడీపీఓ



హుజూర్‌నగర్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ వెంకటలక్ష్మి

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని 5, 7, 10 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆధ్యాత్మికవేత్త ఊరే వెంకయ్య రూ.2,500 విలువ గల పలకలు, బలపాలు, బిస్కెట్ ప్యాకెట్లను చిన్నారులకు అందజేశారు. 4, 9వ అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ సభ్యులు, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నమోదు పెంచాలి

చిలుకూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదు పెంచాలని హుజూర్‌నగర్ సెక్టార్ సీడీపీఓ వెంకటలక్ష్మి, చిలుకూరు ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలుకూరు అంగన్‌వాడీ కేంద్రం– 4లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు. సూపర్‌వైజర్ సునిత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు షరీఫ్‌ఫుద్దీన్, అంగన్‌వాడీ టీచర్ సిరికొండ కవిత, టీచర్లుపాల్గొన్నారు.

జెర్రిపోతులగూడెంలో..

మండలంలోని బేతవోలు, జెర్రిపోతులగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం చిన్నారులకు సామూహిక అక్షరాభాస్యం నిర్వహించారు. సూపర్‌వైజర్ ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శులు రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వేణుగోపాలపురంలో..

నడిగూడెం : మండలంలోని వేణుగోపాలపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మంగళవారం మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు చిట్టెమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

గుడుగుంట్లపాలెంలో..

పాలకవీడు : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ కళావతి, పంచాయతీ కార్యదర్శి వినయ్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, మాజీ సర్పంచ్‌లు బూషిపల్లి వెంకట్‌రెడ్డి, పుట్టూరి నర్సిరెడ్డి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గానుగబండలో..

గరిడేపల్లి : మండలంలోని గానుగబండ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. టీచర్ పోకల వెంకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి పాల్గొన్నారు.

ఆకుపాములలో..

మునగాల : అమ్మమాట– అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునగాల మండలంని ఆకుపాముల గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం– 2లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బెజవాడ సరిత, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, దుర్గ, ఉమ, ఉమారాణి, ఆశావర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పులగంబండతండాలో..

నేరేడుచర్ల : మండలంలోని పులగంబండతండాలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు సామూహిక అక్షరాభాస్యం చేయించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడారు. గ్రామంలోని చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వీరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు సైదమ్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

హుజూర్‌నగర్ : స్థానిక సంస్థల ఎన్నికలపై తొందరపాటు నిర్ణయాలు వద్దని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రంగా కోరారు. మంగళవారం ఆయన హుజూర్‌నగర్‌లో మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాకనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

‘భూభారతి’తో భూసమస్యలు పరిష్కారం

- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



మునగాల : రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ బి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 11 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 1517 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్, సీపీఎం నాయకులు దేవరం వెంకటరెడ్డి, డి.స్టాలిన్‌రెడ్డి, మండల ఆర్‌ఐ ఎస్.రామారావు పాల్గొన్నారు.

భూసమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి

నడిగూడెం : భూ భారతి రెవెన్యూ సదస్సులలో రైతులు భూసమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కరివిరాలలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్, ఆర్‌ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సైదులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీటీ మౌనిక, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కౌన్సిలర్ నాగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

1129 దరఖాస్తులు

నడిగూడెం : మండల వ్యాప్తంగా నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో 1129 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వి.సరిత మంగళవారం తెలిపారు. తెల్లబెల్లి రెవెన్యూ సదస్సులో 35, రామాపురం– 179, చాకిరాల– 114, సిరిపురం– 201, నడిగూడెం– 52, రత్నవరం– 113, ఎఖలాస్‌ఖాన్‌పేట– 20, బృందావనపురం– 74, వల్లాపురం– 40, కాగితరామచంద్రాపురం– 53, కరివిరాల– 248, దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



కోదాడరూరల్ : ఎమ్మెల్యే పద్మావతి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, నాయకులు



అనంతగిరిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి



చిలుకూరులో..

కోదాడరూరల్ : ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం అశోక్‌నగర్‌లోని మానసిక దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు, పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేషు, బెంజిమెన్, శరభేశ్వరరావు, చౌడం హనుమంతరావు, రఘుపతి, అప్పారావు ఉన్నారు.

ఎర్నేని బాబు ఆధ్వర్యంలో..

పట్టణంలోని శకుంతల థియేటర్ సెంటర్‌లో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పెండెం వెంకటేశ్వర్లు, ఖాజా, కృష్ణారావు, విద్యాసాగర్, రామారావు, అంజన్‌గౌడ్ ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి సన్మానం

మఠంపల్లి : కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మఠంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీని వాస్, చౌటపల్లి ఆలయ చైర్మన్ సింగారపు సైదులు, మాజీ చైర్మన్ రామిరెడ్డి, కిషోర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సక్రునాయక్, సక్రియానాయక్, ఉన్నారు.

హుజూర్‌నగర్ : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను హుజూర్‌నగర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, దొంతగాని శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, సైదా మేస్త్రీ, కోడి ఉపేందర్, అమర్‌నాథ్‌రెడ్డి, జి.రాములు, జి.శివ, ఎస్.కోటేశ్వరరావు, ముక్కంటి, సైదులునాయక్, వి.కృష్ణ, సావిత్రి, కె.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను మహిళా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నాయకులు బి.రజిత, సావిత్రి, మహాలక్ష్మి, రజిత, కోటమ్మ, సుగుణ, ఆశ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, ఉత్తమ్‌పద్మావతి యువసేన నాయకులు జి.విజయ్, నాగరాజు, డి.శ్రీకాంత్, ఎం.శ్రీరామ్, డి.సందీప్, మహమూద్ పాల్గొన్నారు.

రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ

ఎమ్మెల్యే పద్మావతి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చింతకాయల నాగరాజు ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల బోస్, మండవ శ్రీనివాస్, ఉప్పల రజిత, వీరభద్రం పాల్గొన్నారు.

కలకోవలో..

ఎమ్మెల్యే పద్మావతి పుట్టినరోజు సందర్భంగా కలకోవలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పనస నవీన ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు దొంగరి అప్పారావు, పనస విజయ్, మండవ వెంకన్న, బెల్లకొండ నరసింహారావు, చంద్రశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర పుల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, కొండపల్లి వాసు, బాణోతు బాబునాయక్, ఈదుల కృష్ణయ్య, దేగ కొండయ్య, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, గునుకుల స్వరూపరెడ్డి, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష

ఖమ్మం లీగల్: అప్పు చెల్లించే క్రమాన జారీచేసిన చెక్కు చెల్లకపోవడంతో సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన రంగవరపు ఉమామహేష్‌కు ఏడాది జైలుశిక్ష విధిస్తూ ఖమ్మం రెండో అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ తీర్పుచెప్పారు. మంగళవారం వెలువడిన ఈ తీర్పు వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లికి చెందిన వ్యక్తి వద్ద ఉమామహేష్ 2013 ఫిబ్రవరిలో రూ.3.80 లక్షల అప్పు తీసుకున్నాడు. తిరిగి 2014 ఫిబ్రవరిలో ఆయన జారీ చేసిన చెక్కును బ్యాంకులో జమ చేస్తే సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురైంది. దీంతో ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేశాడు. కేసు విచారణ అనంతరం ఉమామహేష్‌కు ఏడాది జైలు శిక్ష విధించడమే కాకుండా.. ఫిర్యాదికి రూ.3.80 లక్షలు చెల్లించాలని న్యాయాధికారి తీర్పు చెప్పారు.

ప్రభుత్వం మారణహోమాన్ని నిలిపివేయాలి

మునగాల : ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ గిరిజనులు, అమాయకులపై చేస్తున్న మారణహోమాన్ని బీజేపీ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వక్కంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహాధర్నాకు మునగాల నుంచి న్యూడెమొక్రసీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ఐఎఫ్ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, కామళ్ల శ్రీను, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కామళ్ల ఉదయ్, పులి రాఖీ, పీవైఎల్ జిల్లా నాయకులు కామళ్ల సుందరయ్య, పొన్నం బ్రహ్మం, అరుణోదయ డివిజన్ నాయకులు కోటయ్య, అనిల్, వెంకటేశ్వర్లు, విజయ్ పాల్గొన్నారు.